మీ గళం.. మా కలం...

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :123 ఎడిటర్: గొడిశాల సోమయ్య ఆదివారం 29-09-2024 పేజీలు :4 వెల : 2రూ

## ప్రధాని మోదీ మహారాష్ట్ర పర్యటన ఖరారు..



నమస్తే హైదరాబాద్ : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మహారాష్ట్ర పర్యటన ఖరారైంది. శనివారం(సెప్టెంబర్ 29) పూణెలోని జిల్లా కోర్టు నుంచి స్వర్గేట్ వరకు మెట్రో లైన్‌ను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించనున్నారు. దీనితో పాటు, మహారాష్ట్రలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలను కూడా ప్రధాని ఆన్‌లైన్‌లో ప్రారంభించి, జాతికి అంకితం చేయనున్నారు.మహారాష్ట్రలోని పూణెలో ప్రధాని గురువారం పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించబోతున్నారని ముందుగా సమాచారం ఇచ్చారు. కానీ వర్షం కారణంగా ప్రధాని నరేంద్ర మోదీ పూణె పర్యటన రద్దయింది. అందుకే, ఇప్పుడు ప్రధాని నరేంద్ర మోదీ ఈ కార్యక్రమాలన్నింటినీ సెప్టెంబర్ 29న ఆన్‌లైన్‌లో ప్రారంభించనున్నారు. వీటిలో డిస్ట్రిక్ట్ కోర్ట్ మెట్రో స్టేషన్ నుండి పూణేలోని స్వర్గేట్ మెట్రో స్టేషన్ వరకు భూగర్భ మార్గం ప్రారంభోత్సవం, స్వర్గేట్-కత్రాజ్ మెట్రో స్టేషన్‌కు భూమి పూజ ఉన్నాయి. అలాగే, క్రాంతిజ్యోతి సావిత్రీబాయి పూలే స్మారక్ భిదేవాడ మొదటి బాలికల పాఠశాల, ఈ భవనానికి శంకుస్థాపన చేయనున్నారు. దీంతో పాటు షోలాపూర్ విమానాశ్రయాన్ని కూడా ప్రధాని మోదీ ఆన్‌లైన్‌లో ప్రారంభించనున్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆయన మెట్రో కారిడార్‌ను జెండా ఊపి రూ. 22,600 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు. ఇక దాదాపు రూ. 2,955 కోట్లతో అభివృద్ధి చేయనున్న పూణే మెట్రో ఫేజ్-1లోని స్వర్గేట్-కత్రాజ్ ఎక్స్‌టెన్షన్‌కు ప్రధాని శంకుస్థాపన చేస్తారు. దాదాపు 5.46 కి.మీల ఈ దక్షిణ విస్తరణ మార్కెట్ యార్డ్, పద్మావతి, కత్రాజ్ అనే మూడు స్టేషన్లతో పూర్తిగా భూగర్భంలో నిర్మిస్తున్నారు.

ఇక, ప్రభుత్వ జాతీయ పారిశ్రామిక కారిడార్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ కింద 7,855 ఎకరాల విస్తీర్ణంలో విస్తారమైన పరివర్తన ప్రాజెక్ట్ బిడ్కిన్ ఇండస్ట్రియల్ ఏరియాను ప్రధాని జాతికి అంకితం చేస్తారు. భారతదేశంలోని, మహారాష్ట్రలోని ఛత్రపతి శంభాజీనగర్‌కు దక్షిణాన 20 కిలోమీటర్ల దూరంలో ఈ కారిడార్ రూపుదిద్దుకుంటోంది. ఢిల్లీ ముంబై ఇండస్ట్రియల్ కారిడార్ కింద అభివృద్ధి చేసిన ప్రాజెక్ట్ మరఠ్వాడా ప్రాంతంలో శక్తివంతమైన ఆర్థిక కేంద్రంగా అపారమైన సామర్థ్యాన్ని కలిగి కేంద్రంగా అవతరించబోతోంది. కేంద్ర ప్రభుత్వం మొత్తం 3 దశల్లో అభివృద్ధి చేస్తున్న ఈ ప్రాజెక్టు వ్యయం రూ. 6,400 కోట్లు. పర్యాటకులు, వ్యాపార, యాత్రికులు, పెట్టుబడిదారులకు షోలాపూర్‌ను మరింత అందుబాటులోకి తీసుకురావడానికి, కనెక్టివిటీని గణనీయంగా మెరుగుపరిచే షోలాపూర్ విమానాశ్రయాన్ని ప్రధాని ప్రారంభిస్తారు. షోలాపూర్‌లోని ప్రస్తుత టెర్మినల్ భవనం సంవత్సరానికి 4.1 లక్షల మంది ప్రయాణికులకు సేవలందించేలా పునరుద్ధరించడం జరుగుతోంది. అనంతరం భిదేవాడలో క్రాంతిజ్యోతి సావిత్రిబాయి పూలే మొదటి బాలికల పాఠశాల స్మారకానికి కూడా ప్రధాన మంత్రి శంకుస్థాపన చేస్తారు.

## మహిళే ఇంటి యజమానిగా..



నమస్తే హైదరాబాద్ : కుటుంబ డిజిటల్ కార్డులో మహిళనే ఇంటి యజమానిగా గుర్తించాలని, ఇతర కుటుంబ సభ్యుల పేర్లు, వారి వివరాలు కార్డు వెనుక ఉంచాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డులకు సంబంధించి రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్యామిలీ డిజిటల్ కార్డులపై ఈ నెల 25వ తేదీ నుంచి 27 వ తేదీ వరకు రాజస్థాన్, హర్యానా, కర్ణాటక, మహారాష్ట్రల్లో పర్యటించిన అధికారులు చేసిన అధ్యయనంపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. కార్డుల రూపకల్పలో ఆయా రాష్ట్రాలు సేకరించిన వివరాలు, కార్డులతో కలిగే ప్రయోజనాలు, లోపాలను అధికారులు వివరించారు.ప్రస్తుతం ఉన్న రేషన్, రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఐటీ, వ్యవసాయ, ఇతర సంక్షేమ పథకాల్లోని డాటా ఆధారంగా కుటుంబాల నిర్ధారణ చేయాలని సీఎం అధికారులకు సూచించారు. ఇతర రాష్ట్రాల కార్డుల రూపకల్పన, జారీలో ఉన్న మేలైన అంశాలను స్వీకరించాలని, లోపాలను పక్కనపెట్టాలన్నారు. బ్యాంకు ఖాతాలు, పాన్ కార్డుల వంటి అనవసర సమాచారం సేకరించాల్సిన పని లేదన్నారు.

2లో

## అప్పుడలా.. ఇప్పుడిలా..



నమస్తే హైదరాబాద్ : ఒకవైపు హైడ్రా హడల్.. మరోవైపు మూసీ సుందరీకరణ గుబులు.. వెరసీ.. హైదరాబాద్ ప్రజలకు కంటిమీద కునుకు లేని పరిస్థితులు.. అటు.. మూసీ రివర్ బెడ్ పరిధిలోని ఇళ్లకు రెడ్ మార్కులు.. ఇటు.. చెరువులు, నాలాల పరిధిలో ఉన్నాయంటూ నోటీసులు.. ఇంకేముంది.. హైదరాబాద్‌లోని పలు ఆయా ప్రాంతాలవారు వణికిపోతున్నారు. బఫర్‌జోన్, ఎఫ్‌టీఎల్ పరిధిలో కొనుగోలు చేసినవారు హైరానా పడుతున్నారు. హైడ్రా బుల్డోజర్ ఎప్పుడు తమపైకి వస్తుందోనని ఆందోళనకు గురవుతున్నారు. తమ ఇళ్లు బఫర్‌జోన్‌లో, ఎఫ్‌టీఎల్‌లో ఉన్నాయా.. తమ పరిస్థితి ఏమిటని గుబులు చెందుతున్నారు. దాంతో.. హైదరాబాద్‌లో హైడ్రాకు వ్యతిరేకంగా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. వీరి రాజకీయ పార్టీలు మద్దతు లభిస్తుండటంతో ఆందోళనలు ఉధృతమవుతున్నాయి.అయితే.. మొదట హైడ్రాపై ప్రశంసలు కురవగా.. ఇప్పుడు సామాన్యులు బాధితులవుతున్న నేపథ్యంలో.. విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో.. పలువురు రాజకీయ నాయకులు రకరకాల కామెంట్లు చేస్తున్నారు. హైడ్రా, హైదరాబాద్ మీద పడ్డ హైడ్రోజన్ బాంబు.. పర్టిక్యులర్‌గా పేదల ఇళ్లే టార్గెట్‌గా ధ్వంసం చేసే కుట్ర.. అంటూ పొలిటికల్ బ్లాస్టింగ్ జరుగుతోంది. హైడ్రా కూల్చివేతలతో మనస్తాపం చెంది.. ఆత్మహత్య చేసుకున్నట్టు చెబుతున్న బుచ్చమ్మ కుటుంబసభ్యులను పరామర్శించారు బీఆర్ఎస్ నేతలు. హైడ్రా తీరుపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇది ఆత్మహత్య కాదు.. ప్రభుత్వం చేసిన హత్య.. అని విమర్శించారు. మొదట్లో హైడ్రా కూల్చివేతలను అభినందించిన కేఏ పాల్.. ఏపీలోనూ హైడ్రా లాంటి సంస్థను ఏర్పాటు కావాలని ప్రజాశాంతి పార్టీ కేఏ పాల్ అకాంక్షించారు. నది పరివాహక ప్రాంతాల్లో అక్రమంగా కట్టుకున్న ఇళ్లను కూల్చి వేయాలంటూ డిమాండ్ చేశారు. ఇక తాజాగా

2లో

## కారుపార్టీ కొత్త వ్యూహం ఏంటి?



నమస్తే హైదరాబాద్ : తెలంగాణలో కొత్త ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావొస్తున్నా.. ఎన్నికల నాటి వేడి ఇంకా రాజుకుంటూనే ఉంది. పాలక ప్రతిపక్షాలు తగ్గేదేలె అంటున్నాయి. ఇలాంటి సందర్భంతో అత్యంత కీలకమైన స్థానిక ఎన్నికలు రాబోతుండటంతో.. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ పక్కా వ్యూహం సిద్ధం చేస్తోందట. ప్రభుత్వ వైఫల్యాలపై పోరుబాటకు సన్నద్ధమవుతోంది. తనను పడగొట్టి.. కాంగ్రెస్ ఖిల్లా కట్టుకున్న ఆ జిల్లా నుంచే.. దాన్ని అమలు చేయబోతోందట..!రేవంత్ సర్కార్ వైఫల్యాలపై భారత రాష్ట్ర సమితి పోరాటానికి సిద్ధమవుతోంది. ప్రజావ్యతిరేక విధానాలతో పాటు మంత్రుల వ్యవహార శైలి, అవినీతి, అరాచకాలు, అవినీతిని ఎండగట్టే లక్ష్యంగా కార్యాచరణ రూపొందిస్తోంది. ప్రభుత్వ ప్రజా వ్యతిరేకతను అనుకూలంగా మార్చుకునేందుకు బీఆర్ఎస్ ప్రయత్నిస్తోంది. ఇప్పటి నుండే స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా ప్రజాక్షేత్రంలోకి వెళ్లేందుకు %దీ=ా% ప్లాన్ చేస్తోందట. కదనరంగంలో దిగేందుకు అధినేతలు కేసీఆర్, కేటీఆర్ రెఢి అవుతున్నారట. నియోజక వర్గాల పర్యటనకు సిద్ధమవుతున్నారట. ఇందుకు మరోసారి నల్లగొండ నుంచే ఉద్యమానికి బీఆర్ఎస్ సిద్ధమవుతోందన్న టాక్ వినిపిస్తోంది. రాష్ట్రంలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ ల మధ్య వార్ నడుస్తోంది. రైతుబంధు, హైడ్రా వంటి కీలకమైన అంశాల్లో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై బీఆర్ఎస్ నేతలు ముప్పేట దాడి చేస్తున్నారు. మరోవైపు ప్రభుత్వ వైఫల్యాలపై బీఆర్ఎస్ సమరానికి సిద్ధమవుతోంది. ఇందుకు నల్లగొండ నుంచి శ్రీకారం చుట్టాలని బీఆర్ఎస్ భావిస్తోందట.

## రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు మంత్రి సీతక్క అరుదైన కానుక.



నమస్తే హైదరాబాద్ : బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో రాష్ట్రపతి ద్రౌపతి ముర్ముతో రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమల శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ అలియాస్ సీతక్క ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ములుగు గ్రామపంచాయతీని మున్సిపాలిటిగా మార్చే చట్టానికి ఆమోదం తెలపాలని రాష్ట్రపతికి వినతిపత్రం సమర్పించారు. రెండు సంవత్సరాలుగా రాష్ట్రపతి కార్యాలయంలో ములుగు మున్సిపాలిటీ బిల్లు పెండింగ్ లో ఉందని, బిల్లును ఆమోదిస్తే ములుగు గ్రామపంచాయతీకి మున్సిపాలిటీ హోదా దక్కుతుందని రాష్ట్రపతికి మంత్రి సీతక్క వివరించారు. త్వరలో బిల్లు క్లియర్ అయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము హైదరాబాద్ చేరుకున్నప్పటి నుంచి, ఢిల్లీకి తిరుగు ప్రయాణం అయ్యేంత వరకు రాష్ట్రపతి పర్యటన ఆద్యంతం మినిస్టర్ ఇన్ వెయిటింగ్ హోదాలో మంత్రి సీతక్క రాష్ట్రపతి వెంటే ఉన్నారు. అమె కావల్సిన అన్ని సౌకర్యాలను దగ్గరుండి మరీ చూసుకున్నారు మంత్రి సీతక్క. బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో భారతీయ కళా మహోత్సవ కార్యక్రమన్ని రాష్ట్రపతి ప్రారంభించగా అదే వేదిక నుంచి మంత్రి సీతక్క ప్రసంగించారు. ఈశాన్య రాష్ట్రాల సంప్రదాయ నృత్యాలతో కళా మహోత్సవ కార్యక్రమం కొనసాగటం పట్ల సీతక్క హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ ఆదివాసీ బిడ్డగా ఆదివాసీ గిరిజనుల నృత్యాలు తనను కట్టిపడేస్తాయని, నృత్యాలను తాను ఎంతగానో ఆస్వాదిస్థానాన్ని చెప్పారు. ఎవరు ఏ స్థాయికి ఎదిగినా తమ మూలాలను మరిచిపోవద్దని కోరారు. సంస్కృతి సాంప్రదాయాల వారసత్వాన్ని భవిష్యత్తు తరాలకు అందించాలన్నారు. దేశంలో ఎన్నో కులాలు, ప్రాంతాలు, జాతులు ఉ

2లో

## హైడ్రా అంటే భయం కాదు.. భవిష్యత్తుకు భరోసా..



నమస్తే హైదరాబాద్ : ప్రజల ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత మన అందరిపై ఉంటుందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు. ఎక్కడ పేదలు నివసిస్తున్న ఇళ్లను కూల్చడం లేదని క్లారిటీ ఇచ్చారు. చెరువులను అక్రమంగా కబ్జా చేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదలబోమన్నారు. మెయిన్ స్ట్రీమ్ మీడియా కంటే ఎక్కువగా సోషల్ మీడియానే హైడ్రాను ఎక్కువగా బూచిగా ప్రచారం చేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.అమీన్ పూర్ లో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అయ్యాయన్న హైడ్రా కమిషనర్, అన్ని వ్యవస్థలను మేనేజ్ చేస్తామన్న ధీమాతో కొందరు బడా వ్యక్తులు ప్రభుత్వ భూములను ఆక్రమిస్తున్నారున్నారు. %చీ% కన్వెన్షన్ కూల్చినప్పుడు పక్కనే ఉన్న గుడిసెలను తొలగించలేదన్నారు. కొందరు అక్రమ వ్యాపారాలు చేస్తూ%ొ% హైడ్రా వచ్చినప్పుడు కిరోసిన్, పెట్రోల్ తో ఆందోళన చేస్తున్నారన్నారు. కూకట్ పల్లి చెరువు దగ్గర ఉన్నవారికి ముందస్తు సమాచారం ఇచ్చామని రంగనాథ్ వెల్లడించారు. కొందరు సీరియస్‌గా తీసుకోలేదని, వారిని ఖాళీ చేయించిన తరువాతనే కూల్చివేతలు స్టార్ట్ చేశామన్నారు. హైడ్రా అనేది ఒక బూచిగా చూపించి బుచ్చమ్మను భయభ్రాంతులకు గురి చేశారన్నారు. హైడ్రా అంటే భరోసా.. అయితే కొందరు హైడ్రాను బూచిగా చూపిస్తున్నారు అది సరైంది

2లో

# మహిళే ఇంటి యజమానిగా..

ఫ్యామిలీ డిజిటల్ కార్డులకు సమచార సేకరణ, వాటిల్లో ఏం ఏం పొందుపర్చాలి. అప్‌డేట్‌కు సంబంధించిన వివరాలను నివేదిక రూపంలో ఆదివారం సాయంత్రంలోగా మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర రాజనరసింహలతో కూడిన మంత్రివర్గ ఉప సంఘానికి అందజేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంత్రివర్గ ఉప సంఘం సూచనల మేరకు అందులో జత చేయాల్సిన, తొలగించాల్సిన అంశాలను సమగ్ర జాబితా రూపొందించాలని సూచించారు. అనంతరం రాష్ట్రంలోని 119 శాసనసభ నియోజకవర్గాల్లో రెండు ప్రాంతాలు ఒక గ్రామీణ, ఒక పట్టణ ప్రాంతాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయాలని సీఎం సూచించారు. కుటుంబాల నిర్ధారణ, ఫ్యామిలీ డిజిటల్ కార్డుల వివరాలకు సంబంధించి అందుబాటులో ఉన్న డాటా ఆధారంగా అక్టోబరు మూడో తేదీ నుంచి పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన ప్రాంతాల్లో క్షేత్ర స్థాయిలోడోర్ టూ డోర్ పరిశీలన చేయించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. పైలెట్ ప్రాజెక్టును పకడ్బందీగా చేపట్టాలని, ఇందుకు గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి నియోజకవర్గానికి ఆర్డీవో స్థాయి అధికారిని, పట్టణ నగర ప్రాంతాల్లో జోనల్ కమిషనర్ స్థాయి అధికారిని పర్యవేక్షణకు నియమించాలని, ప్రతి ఉమ్మడి జిల్లాకు ఇటీవల వరదల సమయంలో వేసిన సీనియర్ అధికారులను పర్యవేక్షకులుగా నియమించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని సీఎం ఆదేశించారు. క్షేత్ర స్థాయి పరిశీలన సమగ్రంగా కచ్చితత్వంతో చేపట్టాలని, ఎటువంటి లోపాలకు తావులేకుండా చూడాలని సీఎం హెచ్చరించారు.

# హైడ్రా అంటే భయం కాదు.. భవిష్యత్తుకు భరోసా..

కాదన్నారు. పేద వాళ్ళను ఇబ్బందులు గురిచేసేందుకు హైడ్రా ఉండదన్నారు. ఇప్పటి వరకు హైడ్రా కూల్చిందీ ఖాళీగా ఉన్న భవనాలు మాత్రమే అన్నారు. మల్లారెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఒవైసీ కాలేజీలు బఫర్ జోన్ లో ఉన్నట్లు మాకు ఫిర్యాదులు వచ్చాయన్నారు. పిల్లల అకడమిక్ ఇయర్ నష్టం జరుగుతుందని ఆలోచన చేస్తున్నామన్నారు. అంతే తప్పా, అక్రమ కట్టడాలు ఎవరివైనా కూల్చివేస్తామన్నారు. పేదల పట్ల ఒకలా, పెద్దోళ్ల పట్ల మరోలా హైడ్రా వ్యవహరించదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు. అక్రమంగా నిర్మించిన పెద్ద వాళ్ళే ప్రథమ టార్గెట్ గా హైడ్రా కూల్చివేతలు చేస్తుందన్నారు. హైడ్రా సైలెంట్ గా ఏమి లేదని.. హైడ్రా తన పని తానూ చేసుకుంటూ పోతుందన్నారు..

# అప్పుడలా.. ఇప్పుడిలా..

హైడ్రా అంటే జనానికి నిద్ర కరువు చేస్తున్న హైడ్రోజన్ బాంబు అన్నారు కేఏ పాల్. హైడ్రా అనేది పొలిటికల్ డైవర్షన్ గేమ్ అని మండిపడ్డారు. ఆరు గ్యారంటీల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు వచ్చిన ప్రయోగమే హైడ్రా అట అంటూ ప్రజా శాంతి పార్టీ అధినేత కేఏ పాల్ ఆరోపించారు. పెద్దలను వదిలేసి పేదల ఇండ్లను కూల్చేసి రోడ్డుపాలు చేస్తున్నారని కేఏ పాల్ మండిపడ్డారు. హైడ్రా కూల్చివేతలు వెంటనే ఆపాలంటూ పాల్ డిమాండ్ చేశారు. ఇప్పటికే రోడ్డునపడ్డ పేదలకు ప్రత్యామ్నాయ మార్గాలు చూపించాలని కేఏ పాల్ కోరారు. మరోవైపుఅక్రమ నిర్మాణాలకు కారణమైన అధికారులపైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరోవైపు.. ఇప్పుడు హైడ్రాపై హైకోర్టులో పిటిషన్ వేసేందుకు కేఏ పాల్ సిద్ధమవుతుండటం గమనార్హం.

# రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు మంత్రి సీతక్క అరుదైన కానుక.

న్నప్పటికీ భిన్నత్వంలో ఏకత్వమే భారత దేశానికి అసలైన బలమని తెలిపారు. హైదరాబాద్ పర్యటన ముగించుకొని ఢిల్లీ బయలుదేరిన రాష్ట్రపతి ద్రౌపతి ముర్ముకు బేగంపేట విమానాశ్రయంలో తెలంగాణ పల్లె సంస్కృతి ఉట్టిపడే పెయింటింగ్ ను రాష్ట్రపతికి మంత్రి సీతక్క బహుకరించారు. గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, సహచర మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు హార్కర వేణుగోపాల్ తో కలిసి మంత్రి సీతక్క వీడ్కోలు పలికారు.

# దొంతి ఇస్తారి మృతదేహానికి నివాళు లర్పించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన దొంతి ఇస్తారి అనారోగ్యంతో మృతి చెందాడు విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి దయాకర్ రావు వారి ఇంటికి వెళ్లి ఇస్తారి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వాళ్ళ కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి బి ఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని కొనియాడారు . ఈ కార్యక్రమంలోని . టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పల్ల సుందర్ రాంరెడ్డి, మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్, జిల్లా నాయకుడు సోమ సుందర్ , మండల ప్రధాన కార్యదర్శి చింత రవి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు ,

# తొర్రూరు డబుల్ బెడ్ రూమ్ బాధితులకు అండగా మాజీ మంత్రి ఎర్రబెల్లి-

జనగామ జిల్లా (నమస్తే హైదరాబాద్) జనగామ జిల్లా పాలకుర్తి మండలం తొర్రూరు(జే ) డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులతో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కలిసి కలెక్టర్కు వినతి పత్రం అందించి, నిరుపేదలకు న్యాయం చేయగలరని కోరారు.

అనంతరం ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ....

పేదలను దగా చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.

తెలంగాణ ప్రభుత్వంలో నిరుపేదలకు ఇచ్చిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను గుంజుకోవడం ప్రజాస్వామ్య విరుద్ధం పార్టీలకు అతీతంగా గ్రామ సభలో అభ్యర్థులను ఎంపిక చేసినారు.

ధనికులు ఎవరు లేరు డబల్ బెడ్ రూమ్స్ లో ఉన్నవారు అందరూ పేదలేననిపాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని విధాల డెవలప్మెంట్ చేశాను ఉన్నవాటిని కాపాడండి,అని కోరారు.

పేదలకు అన్యాయం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు.



పేదల పక్షాన పోరాడుతాం న్యాయం జరిగే వరకు కొట్లాడుతాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో తొర్రూరు(జే) డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు, పాలకుర్తి ,దేవరుప్పుల కొడకండ్ల, మండలాల బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల సంపూర్ణ ఆరోగ్యం కోసమే పని చేస్తాం

అంగన్వాడి టీచర్ గండి పెల్లి రామ తార



దేవరుప్పుల(నమస్తే హైదరాబాద్ ): దేవరుప్పుల మండలంలోని ధర్మపురం అంగన్వాడి సెంటర్ లోని పిల్లల సంపూర్ణ అభివృద్ధి, మేధస్సు పెంపొందించడం, బడికి సంసిద్ధులను చేయడం ప్రీస్కూల్ ముఖ్య ఉద్దేశ్యమని అంగన్వాడీ టీచర్ గండి పెల్లి రామతార అన్నారు.అంగన్వాడీ కేంద్రంలోని ఐసిడిఎస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శనివారం. పోషణమాసం కార్యక్రమంలో భాగంగా ఈసిఈసి డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్కువ ఖర్చులో ఎక్కువ పోషక విలువలు కలిగిన చిరుధాన్యాలు ఆకుకూరలు, పండ్లు గర్భవతులు, బాలింతలు, పిల్లలు తప్పనిసరిగా తీసుకోవాలని దాని వల్ల అనేక వ్యాధుల నుండి రక్షణ కలుగుతుందని తెలియజేశారు. ఆరోగ్యమే మహాభాగ్యం కాబట్టి ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని, పరిశుభ్రత పాటించాలని అన్నారు. ప్రీ స్కూల్ విద్యతో చిన్నారులకు అనేక లాభాలున్నాయని ముఖ్యంగా మూడు నుంచి ఆరేండ్లలోపు పిల్లల్లో మెదడు శరవేగంగా అభివృద్ధి చెందే దశలో వారికి అవగాహనతో కూడిన విద్యను అందించడం జరుగుతుందని భవిష్యత్తులో వారికి ఎన్నో ప్రయోజనాలుంటాయని మేధోశక్తి పెరుగుతుందని ఇంట్లో ఉన్నట్లు అనిపించేలా విద్యా బోధన నేర్పడం ఆట పాటలతో విద్యనేర్పడం పిల్లలు శారీరకంగా, మానసికంగా ఎంతగానో అభివృద్ధి చెందడానికి ఆస్కారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా విజయ, పిల్లల తల్లులు, గర్భిణీలు, కిశోర బాలికలు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతాప సింగారం జిల్లా పరిషత్ పాఠశాలను పరిశీలించి, సమస్యలు అడిగి తెలుసుకున్న కొండల్ రెడ్డి

పోచారం సెప్టెంబర్ 28 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, పోచారం మున్సిపల్ పరిధిలోని ప్రతాప సింగారం లోని జిల్లా పరిషత్ పాఠశాలను పరిశీలించి విద్యారులతో మాట్లాడి పలు సమస్యలు అడిగి తెలుసుకున్న పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి. విద్యార్థులతో మాట్లాడి ముఖ్యంగా త్రాగు నీటి సమస్య ఉన్నందున వారం రోజుల లోపు నిటి సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. అనంతరం వంటగదిని, టైలెట్లను పరిశీలించారు.

ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావలని కొండల్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమం లో హెచ్ఎంఎస్సి ఏ ఈ ప్రభాకర్ రెడ్డి,ఉపాధ్యాయులు రావి, సత్యనారాయణ,



రమేష్,కృష్ణ, రం రెడ్డి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతహి సేవ 2024 కార్యక్రమంలో పాల్గొన్న పావని జంగయ్య, సాబేర్ అలీ




మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని డ్వాక్రా భవనం లో ఘట్కేసర్ మున్సిపల్ చైర్పర్సన్ ముల్లి పావని ఆధ్వర్యంలో స్వచ్ఛతాహి సేవ 2024 కార్యక్రమంలో ఘట్కేసర్ మున్సిపల్ కమిషనర్ సాబేర్ అలి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ శ్రీమతి ముల్లి పావని మాట్లాడుతూ మున్సిపల్ పారిశుద్ధ కార్మికులు ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని , కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే ఘట్కేసర్ పట్టణం అనేది పరిశుభ్రంగా ఉంటుంది, పట్టణం పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉండగలుగుతారు, కావున కార్మికులు పని చేసే సమయం లో కచ్చితంగా ప్రతి ఒక్కరూ హాండ్ గ్లోవ్స్ , అప్రోన్ , ఫేస్ మాస్క్ ధరించాలని అన్నారు మరియు పని ముట్లు వాడే విధానం సరిగ్గా అర్థం చేసుకొని పని చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఘాట్ కేసర్ కాంగ్రెస్ నాయకులు సీరాజ్, శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీను , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ రాజేష్ , ఎం ఈ పి ఎం ఏ సి ఓ యోగేశ్వర్ , జవాన్లు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మతోన్మాదాన్ని పూర్తిగా నిర్మూలిస్తేనే అదే భగత్ సింగ్ కు ఘనమైన నివాళి.




నమస్తే హైదరాబాద్ : శనివారం రోజున ఆలేరు గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో ఎస్ ఎఫ్ ఐ ఆలేరు మండల కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 117వ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కాసుల నరేష్ మాట్లాడుతూ నూనూగు మీసాల ప్రాయంలో దేశం కోసం ఉరికంబాన్ని ముద్దాడిన భగత్ సింగ్ దేశానికి ఆదర్శం అని సెంట్రల్ లో ఉన్న బీజేపీ ప్రభుత్వం మత ఘర్షణలకు దారి తీసే విధంగా ఆలోచనలు ఉన్నాయని అన్నారు నూతన విద్యా విధానం తీసుకువచ్చి అందులో మతాన్ని అంటించే విధంగా చేస్తున్నారని దేశం లో పూర్తిగా మతోన్మాదాన్ని నిర్మూలిస్తేనే భగత్ సింగ్ కు ఘనమైన నివాళి అని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ మండల ఉపాధ్యక్షులు కాముని ప్రణయ్ సభ్యులు చింతకింది మల్లికార్జున్,మద్దెల సాయి,గణేష్,కళాశాల విద్యార్థులు కళ్యాణి,స్వాతి,లేఖన,మౌనిక,కీర్తన తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను ఆదుకోవాలి - నవీన్ కుమార్

ఘట్కేసర్ సెప్టెంబర్ 28 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్, హరిహర కల భవన్ లో జరిగిన తెలంగాణ ఉద్యమకారుల సమావేశంలో కొలకలూరి నవీన్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ కార్మిక సమైక్య (టీ కే ఎస్) 2001 నుండి ఇప్పటివరకు పోరాటం చేస్తూనే ఉంది, 2014లో జూన్ 2వ తేదీన తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి గత పది సంవత్సరాలలో టిఆర్ఎస్ ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి కలవకుంట్ల చంద్రశేఖర రావు ఉద్యమకారులను పట్టించుకున్న పాపాన పోలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం, మీరు మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ప్రతి ఉద్యమకారునికి 250 గజాల ఇంటి స్థలముతో పాటు 25 వేల రూపాయల గౌరవ వేతనం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం అయినది. ఈ కార్యక్రమంలో తెలంగాణ కార్మిక సమైక్య వ్యవస్థాపక అధ్యక్షుడు కలకోటి రామన్న, టీకేఎస్ జనరల్ సెక్రెటరీ మరాఠీ



దాస్, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి : కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



నమస్తే హైదరాబాద్, శేరిలింగంపల్లి న్యూస్ : గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని కేశవనగర్ గౌలిదొడ్డి లో రూ.50 లక్షలతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను శనివారం కాలనీ వాసులతో కలిసి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ కాలనీ వాసులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా లెవెల్స్ సరి చూసుకుంటూ వీలైనంత త్వరగా సిసిరోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయాలని అధికారులకు కాంట్రాక్టర్ కు సూచించారు. డివిజన్ పరిధిలో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తెచ్చిన వెంటనే పరిష్కరిస్తున్నట్లు వారు తెలిపారు. గచ్చిబౌలి డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమన్నారు. ప్రజలకు మేలైన మౌలిక వసతుల కల్పనకు పూర్తిగా కట్టుబడి ఉన్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు తిరుపతి,సీనియర్ నాయకులు భిక్షపతి, శేఖర్,బాలకృష్ణ, హనుమంతు, గణేష్,సుమన్ ప్రసాద్,శ్రీను, రాజు,గోవింద,నగేష్, ఆనంద్, సుధాకర్ ,బాలయ్య, యాదయ్య ,ఎల్లమ్మ, పద్మ,వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్,స్థానిక నేతలు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ

నమస్తే హైదరాబాద్, (శేరిలింగంపల్లి న్యూస్) : శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వరద ముంపు సమస్య శాశ్వత పరిష్కారం కోసం 4 కోట్ల రూపాయల వ్యయంతో చేపడుతున్న బాక్స్ కల్వర్ట్, వరద నీటి కాలువ నిర్మాణ పనులను శనివారం జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి, కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్,జిహెచ్ఎంసీ అధికారులతో కలిసి పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వర్షం పడిన ప్రతిసారి స్థానికులు, వాహనదారులు వరద ముంపు సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వర్షాకాలంలో చిన్న వర్షానికే లింగంపల్లి అండర్ బ్రిడ్జి వరద నీటితో మునిగిపోతుందని, ఈ సమస్య శాశ్వత పరిష్కారం కోసం 4 కోట్ల రూపాయల నిధులతో బాక్స్ కల్వర్ట్ తో పాటు వరద నీటి కాలువ నిర్మాణ పనులను చేపడుతున్నట్టు తెలిపారు. ఈ పనుల్లో వేగం పెంచి, త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.



పనుల్లో ఆలసత్వం ప్రదర్శిస్తే సహించేది లేదని, నాణ్యత లో రాజీ పడకుండా పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. కల్వర్ట్ నిర్మాణ పనులపై అధికారులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. పనులు పూర్తయి ప్రజలకు అందుబాటులో కి వస్తే దశాబ్దాలుగా ప్రజలు ఎదుర్కొంటున్న వరద ముంపు సమస్య నుంచి స్వాంతన లభిస్తుందని అన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పనులు చేపట్టాలని సూచించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో ఫ్లై ఓవర్లు, లింక్ రోడ్లు, రహదారుల విస్తరణ చేపడుతూ ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని అన్నారుఈ కార్యక్రమంలో అధికారులు ఈఈ జికెడి ప్రసాద్ , డీఈ ఆనంద్, డీఈ దుర్గాప్రసాద్, ఏఈలు భాస్కర్, సంతోష్ రెడ్డి, మరియు మాజీ కౌన్సిలర్ విరేశం గౌడ్, జనార్దన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరుబాట

## సిపిఎం జిల్లా కార్య వర్గ సభ్యులు సింగారపు రమేష్




(నమస్తే హైదరాబాద్ )కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించే ప్రజావ్యతిరేక విధానాలపై సిపిఎం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగార రమేష్ అన్నారు. శనివారం దేవరుప్పుల మండలంలోని పెద్దమదూరు గ్రామంలో సిపిఎం శాఖ మహాసభ నిర్వహించారు. ఈ మహాసభకు మునుగొండ రేణుక అధ్యక్షత వహించగా. మహాసభలను పురస్కరించుకొని ప్రారంభ సూచికగా సిపిఎం జెండాను ఆవిష్కరించారు. అనంతరం రమేష్ పాల్గొని మాట్లాడుతూ. బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ దేశ ప్రజలను మోసం చేస్తుందని విమర్శించారు. అనేక కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మికుల హక్కులను కాల రాసిందని. దేశానికి ప్రమాదకరంగా మారిన కేంద్రంలో బిజెపి ప్రభుత్వ విధానాలను జాతీయస్థాయిలో ఎండగడుతున్న సీతారాం ఏచూరి అకాల మరణం దేశ ప్రజలకు తీవ్ర నష్టం కలగజేస్తుందన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలని. రెండు లక్షల రుణమాఫీని ఎటువంటి శక్తులు లేకుండా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు ఇంటి వెంకటరెడ్డి, గ్రామ నాయకులు చేరి పెల్లి ఉమారాణి, గణిపాక సత్తమ్మ, బి అనిత, అల్వాల లక్ష్మి, జి లక్ష్మి, ఎం ముత్యాలు, ఏం రేణుక, వేల్పుల ప్రవళిక తదితరులు పాల్గొన్నారు. అనంతరం పెద్దమదూరు గ్రామ శాఖ కార్యదర్శిగా ఐలాపురం నరసమ్మ శనివారం సిపిఎం శాఖా మహాసభ నిర్వహించగా ఈ మహాసభలో గ్రామ శాఖ కార్యదర్శిగా ఐలాపురం నరసమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# సేఫ్టీ మోకులపై శిక్షణ అవగాహన శిబిరం ఏర్పాటు



(నమస్తే హైదరాబాద్)దేవరుప్పుల మండలం రాంబోజి గూడెం లో ఏర్పాటుచేసిన శిక్షణ శిబిరంలో చుట్టుపక్కల ఉన్న గ్రామాలు చిన్నమదూరు, సింగరాజు పల్లి రామరాజు పల్లి, గొల్లపల్లి ,దేవరుప్పుల, కడవెండి, సీతారాంపురం, కోల్కొండ ధర్మాపురం, మాదాపురం, పెద్దమడూర్ ,నెల్లుట్ల గ్రామాల గీత కార్మికులకు సేఫ్టీ మోకులపై శిక్షణ శిబిరం ఏర్పాటు చేశారు ఈ శిక్షణ కార్యక్రమంలో జనగామ జిల్లా కో - ఆర్డినేటర్ వెంకట మల్లయ్య జనగామ జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ ఎక్సైజ్ ఆఫీసర్స్ 6 మండలాలలో వారం రోజుల నుండి 335 మందికి ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. ట్రైనర్స్ గా గూడ రవీందర్,మొలుగూరి సంతోష్ కుమార్, పోతుల అంజయ్య, బాల్నే కార్తీక్. ఇందులో కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు ఉప్పునూతల అయోధ్య కార్యదర్శి పరిధిల భాస్కర్ ,సొసైటీ అధ్యక్షులు, గుర్రం రామచంద్ర, గుర్రం అశోక్, రాంపల్లి యాదగిరి, ఉప్పునూతల సత్తయ్య, పెద్ద గోని సిద్దయ్య, గొడిశాల బిక్షపతి రాంపల్లి మల్లేష్, రాంపల్లి వెంకన్న ,ములుగురు నరసయ్య ,గైని శ్రీనివాస్ , సోమయ్య, రమేష్ శ్రీనివాస్ ,తదితరులు పాల్గొన్నారు..

# సత్యశోధక్ సమాజ్ స్ఫూర్తితో కుల నిర్మూలన ఉద్యమాలను నిర్మిద్దాం

## కొత్తపల్లి శివకుమార్ సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కమిటీ కార్యదర్శి




నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి సెప్టెంబర్ 28: సత్యశోధక్ సమాజ్ ఉద్యమ స్ఫూర్తితో కుల నిర్మూలన ఉద్యమాలను కొనసాగిద్దామని సీపీఐ(ఎం.ఎల్)మాస్ లైన్ జిల్లా కమిటీ కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు. సత్యశోధక్ సమాజ్ 152వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ అధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని లెనిన్ నగర్ లో సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివ కుమార్ పాల్గొని మాట్లాడుతూ 152 సంవత్సరాల క్రితం మహాత్మ జ్యోతిబాపూలే స్థాపించిన సత్య శోదక్ సమాజ్ ఆనాడు భారతదేశంలో పెను విప్లవాలకు నాంది పలికింది అన్నారు. హైందవ బ్రాహ్మణులు అగ్రవర్ణం,అగ్రకులం పేరుతో దళితులను,శూద్రులను, మహిళలను విపరీతంగా దోపిడీ చేస్తుంటే చూసి చలించి, సత్యశోధకు సమాజ్ అనేటువంటి సంస్థను స్థాపించి పీడితులకు తాడితులకు హక్కులు సాధించడం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడని కొనియాడినారు. భారతదేశంలోని హైందవ వర్గం కులం పేరుతో,మతం పేరుతో మనుషుల్ని దోపిడీ చేయడాన్ని వ్యతిరేకిస్తూ అనేక ఉద్యమాలు నిర్వహించాడని కొనియాడినారు. ఆనాటి అగ్రవర్ణం ఆయనపై,ఆయన సంస్థపై ఎన్నో రకాలుగా దాడులు చేసిన వెనకడుగు వేయని దీశాలి అన్నారు. ఆనాడు ఆయన ఏ ఆశయం కోసం అయితే పోరాడినాడో ఆ ఆశయాలు నేటికీ నెరవేరలేదని, ఆ లక్ష్య సాధనలో సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ ముందు బాగానే ఉంటుందని తెలియజేశారు. కులం, మతం, దోపిడీ లేని సమ సమాజ స్థాపన కోసం సత్యశోధక్ సమాజ్ స్ఫూర్తితో ఉద్యమాలు నిర్వహిద్దామని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న, పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్,పార్టీ జిల్లా నాయకులు పేర్ల నాగయ్య, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కన్వీనర్ గొడ్డలి నర్సయ్య,పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షులు మారసాని చంద్రకళ, ఉపాధ్యక్షులు సూరం రేణుక,పార్టీ డివిజన్ నాయకులు సయ్యద్, పిడమర్తి లింగయ్య,వీరబాబు, జయమ్మ,సంతోషి మాత,పద్మ, సురేష్, ముత్తయ్య, విజయ్, జానయ్య, సైదులు, నర్సయ్య, ఎల్లమ్మ,కల్పన,చిట్టి, కరింబీ తదితరులు పాల్గొన్నారు.

# ఆసరా పింఛన్‌తో రోడ్ల మరమ్మతు

చేవెళ్ల రూరల్, సెప్టెంబర్ 28: రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల పరిధి పోతుగల్ గ్రామంలోని షాద్‌నగర్-చేవెళ్ల హైవేపై ఏర్పడిన గుంతలను పూడ్చేందుకు వృద్ధులు ముందుకొచ్చారు. గ్రామానికి చెందిన 200 మంది పింఛన్ దారులు (వృద్ధులు) రూ.20 చొప్పున రూ.2 వేలు పోగేసి పంచాయతీ కార్యదర్శి అశోక్‌కు అందజేశారు. ఈ డబ్బులతో కార్యదర్శి శనివారం గ్రామ పంచాయతీ సిబ్బందితో కలిసి రోడ్డుకు మరమ్మతులు చేయించారు.

# నియోజకవర్గ అభివృద్ధి పై సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి




నమస్తే హైదరాబాదు (ధర్మసాగర్): స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ అభివృద్ధిపై శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో కలెక్టర్ ప్రావీణ్యతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ధర్మసాగర్, వేలేరు మండలాలకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలపై జిల్లా, మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశానికి హాజరైనారుఈ సందర్భంగా రెవెన్యూ, పంచాయతీరాజ్, రోడ్లు భవనాల శాఖ, విద్యుత్తు, మిషన్ భగీరథ, వైద్య ఆరోగ్య, విద్య, తదితర శాఖలకు సంబంధించిన వివరాలను ఆయా శాఖల అధికారులను ఎమ్మెల్యే, కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, డీఎంహెచ్వో డాక్టర్ లలితా దేవి, డీఈవో వాసంతి, వివిధ శాఖల ఉన్నతాధికారులతో పాటు తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బతుకమ్మ, దసరా ఉత్సవాలకు ఏర్పాట్లను సిద్ధం చేయాలి


-హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి

హనుమకొండ, సెప్టెంబర్ 28 (నమస్తే హైదరాబాద్) అక్టోబర్ రెండవ తేదీ నుండి ప్రారంభమయ్యే బతుకమ్మ, దసరా ఉత్సవాలకు అధికారులు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో దేవాదాయ, రెవెన్యూ, విద్యుత్, సాగునీటిపారుదల, మున్సిపల్, పంచాయతీరాజ్, పోలీస్, మత్స్య, తదితర శాఖల అధికారులతో పాటు వేయి స్తంభాల గుడి, పద్మాక్షమ్మ దేవాలయం, మెట్టుగుట్ట, తదితర ఆలయాల అర్చకులతో బతుకమ్మ, దసరా ఉత్సవాల ఏర్పాట్లపై సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో, నగర పరిధిలో మహిళలు బతుకమ్మ ఆడుకునే ఆలయాల వద్ద పారిశుధ్య నిర్వహణ, విద్యుత్ దీపాలు, తదితర ఏర్పాట్లను సంబంధిత శాఖల అధికారుల సిద్ధం చేయాలన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ ఎప్పటికప్పుడు జరిగేలా చర్యలు చేపట్టాలని, బతుకమ్మ నిమజ్జనం అనంతరం పారిశుధ్యం సక్రమంగా జరిగే విధంగా చూసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఎక్కడ కూడా చిన్న ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. నిమజ్జనం చేసే చెరువుల వద్ద తగిన ఏర్పాట్లను అధికారులు సమన్వయంతో సిద్ధం చేయాలన్నారు. వేయి స్తంభాల దేవాలయం, పద్మాక్షి దేవాలయం, మెట్టు రామలింగేశ్వర స్వామి దేవాలయాల వద్ద ప్రభుత్వం తరఫున చేయాల్సిన ఏర్పాట్లను గురించి



అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ, శంకర శర్మ, విష్ణువర్ధనాచార్యులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సునీత మాట్లాడుతూ దేవాదాయ శాఖ తరపున ఆలయాల వద్ద బతుకమ్మ, దసరా ఉత్సవాలకు ఏర్పాట్లను చేస్తున్నట్లు తెలిపారు. మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో నగరంలోని ఆలయాల వద్ద పారిశుద్ధ్య నిర్వహణ ఏర్పాట్లను ఇప్పటికే మొదలుపెట్టినట్లు ముఖ్య వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రాజేష్ తెలిపారు. పోలీస్ శాఖ తరపున బతుకమ్మ ఉత్సవాలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయనున్నట్లు డీసిపి రవి పేర్కొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లలితా దేవి మాట్లాడుతూ ఆలయాల వద్ద వైద్య శిబిరం ఏర్పాటు చేయడంతోపాటు అంబులెన్స్ ని సిద్ధంగా ఉంచుతామన్నారు. ఈ సమావేశంలో డీఆర్వో వై. వి. గణేష్, జడ్పీ సీఈవో విద్యాలత, డిఆర్డిఓ నాగ పద్మజ, డిపిఓ లక్ష్మీ రమాకాంత్, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు వెంకటేష్, డాక్టర్ నారాయణ, హనుమకొండ ఏసిపి దేవేందర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులతో పాటు ఎంపీడీవోలు పాల్గొన్నారు.

# తొక్కే కదా అని చిన్న చూపు చూసేరు..



ఏ వంటగదిలోనైనా ఉల్లి ఘుమఘుమలు గుప్పుమని రావాల్సిందే. ఇక వంటలో ఉల్లి మరింత రుచిని అద్దేలా చేస్తుంది. ఇక ఉల్లిపాయలు తినడానికి ఎక్కువగా ఇష్టపడేవారు.. తొక్కే కదా అని వాటి తొక్కలను ఎందుకూ పనిరావని పారేస్తున్నారా.? కొంచెం ఆగండి.! ఉల్లి మాదిరిగానే ఉల్లిపాయ తొక్క కూడా పోషకాల గని. ఉల్లిపాయ తొక్కలో కూడా అనేక పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. క్యాల్షియం, పొటాషియం, విటమిన్ ఎ, విటమిన్ ఈ, విటమిన్ సిలతో పాటు యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఈ ఉల్లిపాయ తొక్కల్లో లభిస్తాయి. ఉల్లిపాయ తొక్క జుట్టు రాలడాన్ని నిరోధిస్తుంది..

ముందుగా ఈ ఉల్లిపాయ తొక్కలను కడిగి నీళ్లలో వేసి మరిగించి, ఆ తర్వాత చల్లారిన నీటిని తలకు పట్టించి కాసేపు మసాజ్ చేసి జుట్టును బాగా కడగాలి. ఇది చుండ్రు సమస్యను నయం చేస్తుంది. లేదంటే ఉల్లి తొక్కలను ఉడికించిన నీటిలో కలబందను కలిపి తలకు పట్టించాలి. ఇలా చేయడం వల్ల చుండ్రు సమస్య పూర్తిగా దూరమవుతుంది. అంతే కాకుండా జుట్టు రాలడాన్ని కూడా తగ్గిస్తుంది. మీరు ఉల్లిపాయ తొక్కను మిక్సీలో మెత్తగా పొడి చేసి, కలబందతో కూడా కలపవచ్చు. ఇది జుట్టు ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుంది.

చర్మం కోసం ఉల్లిపాయ తొక్క:

ఉల్లిపాయ తొక్కలో విటమిన్లు ఎ, సి, ఈ పుష్కలంగా దొరుకుతాయి. కాబట్టి ఇది మీ చర్మ ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఉల్లిపాయ తొక్కతో చిటికెడు పసుపు కలిపి.. ఆ పేస్ట్‌లో కొద్దిగా నీరు కలపండి. దీన్ని ముఖానికి పట్టించి 15 నుంచి 20 నిమిషాల పాటు అలాగే ఉంచి.. ఆ తర్వాత ముఖం కడుక్కోవాలి. ఈ ప్యాక్‌ని వారానికి రెండుసార్లు వేసుకుంటే ముఖంపై మచ్చలు పూర్తిగా తొలగిపోతాయి. దోమలను తరిమికొడుతుంది:

ఉల్లిపాయ తొక్క వాసన ఈగలు, దోమలను తరిమికొడుతుంది. ఇందుకోసం ఉల్లిపాయ తొక్కను నీటిలో నానబెట్టి.. ఆ నీటిని స్ప్రే బాటిల్‌లో ఉంచాలి. ఈ నీటిని ఈగలు, దోమలు ఎక్కువగా ఉండే చోట పిచికారీ చేయడం ద్వారా వాటిని ఈజీగా తరిమికొట్టొచ్చు. మన ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవచ్చు.

# రుణమాఫీ చేయకుంటే తిరగబడుతాం

రాయల్ పోస్ట్ : అడ్డగూడూరు, సెప్టెంబర్ 28: రూ.2 లక్షల రుణమాఫీ చేయకుంటే తిరగబడుతామని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌ను రైతులు హెచ్చరించారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరులో విండో కార్యాలయంలో నిర్వహించిన పీఏసీస్ సర్వసభ్య సమావేశానికి హాజరైన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్.. సీఎం రేవంత్‌రెడ్డి పాలన ఎలా ఉందని రైతులను అడిగారు. మండల కేంద్రానికి చెందిన రైతు బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రూ.2 లక్షలపై ఉన్న రైతులు ఆ డబ్బులను బ్యాంకులకు చెల్లిస్తేనే రుణమాఫీ అవుతుందని ఎమ్మెల్యే తెలిపారు. వెంటనే అక్కడున్న రైతులు రూ.2 లక్షల పైన ఉన్న డబ్బులు అప్పుడే కట్టామని తెలుపడంతో కొంచెం సమయం పడుతుంది చెప్పారు.

# ప్రభుత్వ భూమిని కబ్జాదారుల నుండి రక్షించండి

**అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు పంపించండి**

**సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి**






హనుమకొండ, సెప్టెంబర్ 28 (నమస్తే హైదరాబాద్) కాజీపేట, హనుమకొండ.. మండలాల్లో విస్తరించి ఉన్న న్యూ శాయంపేట్ పులిగుట్ట వద్ద ఉన్న ప్రభుత్వ భూమిని కబ్జాదారుల నుండి రక్షించి పేదలకు పంచండని శనివారం హనుమకొండ, కాజీపేట సమ తాసిల్దార్ లకు సిపిఎం ఆధ్వర్యంలో సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి మాట్లాడుతూ న్యూ శాయంపేట్ లో గల. 964, 966. సర్వే నెంబర్లలో సుమారు ప్రభుత్వ భూమి 49 ఎకరాల భూమి కలదని అట్టి భూమిని రియల్ ఎస్టేట్ మాఫియా భూకబ్జాదారులు వందల కోట్ల రూపాయల విలువైన భూమిని కొల్లగొడుతూ దర్జాగా సాదాసీదాగా ఇండ్ల నిర్మాణం చేస్తున్నారని వెంటనే అధికారులు వారిపై చర్య తీసుకుని అట్టినిర్మాలను తొలగించి భూకబ్జా గురైన భూమిని సరిహద్దులు ఏర్పాటు చేసి భూమిని అర్హులైన పేద ప్రజలకు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజలు ఇళ్ల స్థలాలు లేక పక్కా ఇల్లు లేక నగరంలో దుర్భర జీవితం గడుపుతున్నారని తెలిపారు. లేనిపక్షంలో ప్రజలను సమీకరణ చేసి భూ పోరాటాలు నిర్వహిస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా.. సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, కాజీపేట మండల కార్యదర్శి మునగాల బిక్షపతి, హనుమకొండ మండల కార్యదర్శి. ఎషబోయిన శ్రీనివాస్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు వేల్పుల సారంగపాణి, పూర్ణచందర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# కమర్షియల్ ప్రాపర్టీలపై పెట్టుబడి పెడుతున్నారా?



మన దేశంలో మంచి పెట్టుబడి మార్గాల్లో రియల్ ఎస్టేట్ ఒకటి. మంచి రాబడులు అందించే ఈ రంగంలో అనేక మంది పెట్టుబడులు పెడుతున్నారు. భారతదేశ జీడీపీకి రియల్ ఎస్టేట్ రంగం దాదాపు 6.5శాతం-7 శాతం వరకూ దోహదం చేస్తుందని పలు సర్వేలు చెబుతున్నాయి. కాగా కమర్షియల్ ప్రాపర్టీస్?లో పెట్టుబడి మంచి రాబడిని అందిస్తోంది. ఇది స్థిరమైన ఆదాయాన్ని అందిస్తుంది. అయితే ఎంత రాబడినిస్తుందో అంతే స్థాయిలో రిస్క్ కూడా ఉంటుంది. అనుభవం లేని వారు, మొదటిసారి కొనుగోలుదారులు ఇబ్బందులు పడే అవకాశం ఉంటుంది. అందుకే రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే వారు తెలివిగా వ్యవహరించడంతో పాటు జాగ్రత్తగా చూసుకోవడం ముఖ్యం. ప్రాపర్టీ కండిషన్ ఎలా ఉంది?

కమర్షియల్ ప్రాపర్టీలలో పెట్టుబడి పెట్టేటప్పుడు కేవలం ఆ ప్రాపర్టీ ఉన్న ప్రదేశం, దాని ధర మీద మాత్రమే దృష్టి పెడితే సరిపోదు. మీరు కొనుగోలు చేసే భవనం భౌతిక పరిస్థితి, లేదా ఆ స్థలం పరిస్థితిని పరిశీలించడం చాలా ముఖ్యం. క్షుణ్ణంగా తనిఖీ చేయకపోతే తరచుగా ఊహించని మరమ్మతు ఖర్చులు వంటి సమస్యలకు దారితీయవచ్చు. ఒకవేళ మీరు ఎంచుకుంటున్న ఆస్తి ఇంతకు ముందు పారిశ్రామిక అవసరాల కోసం ఉపయోగించబడి ఉంటే, ముడి పదార్థాలను నిల్వ చేసిన స్థలాలను తనిఖీ చేయండి. సాధారణంగా, అలాంటి ఆస్తిని కొనుగోలు చేసిన వెంటనే పునరుద్ధరణ అవసరం అవుతాయి.

ఆస్తి విలువను ఎక్కువగా అంచనా వేయడం.. మొదటిసారి కొనుగోలు చేసేవారు చేసే ప్రధాన తప్పు ఏమిటంటే, పన్నులు, నిర్వహణ, బీమా, నిర్వహణ రుసుము వంటి ఖర్చుల పోను నికర ఆదాయం ఎంత వస్తుందనే విషయాన్ని పరిగణనలోకి తీసుకోకుండా ఆస్తి విలువను లెక్క కడుతుంటారు. దీని వల్ల ఆ విలువ తగ్గిపోతుంది. ఫలితంగా అంచనాల కంటే చాలా తక్కువ రాబడిని ఇస్తుంది. ఆస్తి ఆదాయ సామర్థ్యాన్ని అంచనా వేసేటప్పుడు, వాస్తవిక సంఖ్యలను ఉపయోగించాలి. జోనింగ్ చట్టాలు.. ప్రాపర్టీలను ఎలా ఉపయోగించవచ్చో జోనింగ్ చట్టాలు నిర్దేశిస్తాయి. ఇవి ఒక మునిసిపాలిటీ నుంచి మరొక మునిసిపాలిటీకి గణనీయంగా మారుతూ ఉంటాయి. కొంతమంది పెట్టుబడిదారులు వారు ఏదైనా వ్యాపార ప్రయోజనం కోసం ఆస్తిని ఉపయోగించవచ్చని పొరపాటుగా ఊహిస్తారు. అయితే భవనం వారి ఉద్దేశించిన ఉపయోగం కోసం జోన్ చేయబడలేదని తర్వాత తెలుసుకుంటారు. ఈ పొరపాటు ఆలస్యం వల్ల ఖర్చులను పెంచుతుంది. కొనుగోలు చేయడానికి ముందు ఎల్లప్పుడూ జోనింగ్ నిబంధనలను ధ్రువీకరించండి.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..